క్లుప్తంగా

సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ తదితరులు

దొర్నిపాడు: మండలంలోని గుండుపాపల గ్రామంలో రూ.10 లక్షల ఎంపీ ల్యాడ్స్‌తో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిధుల మంజూరుకు సహకరించిన ఏపీ జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ, సచివాలయ కన్వీనర్ జక్కుల రాముడు పాల్గొన్నారు.

సమాజ్ వాదీ పార్టీతో సమసమాజ స్థాపన



అఖిలేష్ యాదవ్‌తో జిల్లా అధ్యక్షుడు శివకృష్ణయాదవ్

నంద్యాల(సిటీ): సమసమాజ స్థాపనే సమాజ్‌వాదీ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చెన్నైలో పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌ను కలిసి రాష్ట్రంలోని సామాజిక స్థితిగతులను వివరించినట్లు చెప్పారు. కుల ప్రాతిపదికన జనాభా నిష్పత్తి ఆధారంగా రాజకీయంగా మార్పులు రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో సామాజిక న్యాయమే లక్ష్యంగా 175 స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేయాలని అఖిలేష్ యాదవ్ దిశానిర్దేశం చేశారన్నారు.

కోలుకోలేక వీఆర్ఓ మృతి

ఆళ్లగడ్డ: రోడ్డుప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వార్డు సచివాలయ వీఆర్ఓ ఆదిలక్ష్మి(30) కోలుకోలేక సోమవారం మృతి చెందింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. ఈనెల 17న నంద్యాలలో జరిగిన బీఎల్ఓల సమావేశం ముగించుకుని ఆదిలక్ష్మి ద్విచక్రవాహనంలో ఇంటికి బయలుదేరింది. పేరాయిపల్లె మెట్ట వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం కర్నూలు వైద్యశాలకు తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందిందని పోలీసులు తెలిపారు.

యాళ్లూరు గ్రామంలో..

గోస్పాడు: పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ యువకుడు కోలుకోలేక సోమవారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు.. యాళ్లూరు గ్రామానికి చెందిన తూ కృష్ణకుమార్ (33) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ పలు ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్నప్పటికీ నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 18న పురుగు మందు తాగాడు. బంధువులు గమనించి నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచనల మేరకు కర్నూలుకు తీసుకెళ్లారు. అక్కడ కోలుకోలేక మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

నంద్యాల(న్యూటౌన్): బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ఎంఈఓలు, హెచ్ఎంలు, వలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్‌లో రాష్ట్రంలో మన జిల్లా వెనుకబడి ఉందన్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బడి బయట ఉన్న 5 నుంచి 18 ఏళ్లలోపు పిల్లందరినీ బడిలో చేర్పించాలన్నారు. గ్రామాల్లో దండోరా వేయించాలన్నారు.

డాక్టరేట్ ప్రదానం



షేక్ షమ

నంద్యాల(సిటీ): స్థానిక విద్యా నగర్‌లో నివాసం ఉంటున్న షేక్ షమకు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. సంస్కృత విభాగం ఆచార్యులు జి.పద్మనాభం పర్యవేక్షణలో సంస్కృత భాషలో 'స్కంధ పురాణాంతర్గత అరుణాచల క్షేత్ర మహత్యం'పై చేసిన పరిశోధనలకు గానూ తనకు డాక్టరేట్ లభించిందని షేక్ షమ సోమవారం తెలిపింది. కాగా డాక్టరేట్ అందుకున్న షమకు పలువురు అభినందనలు తెలిపారు.

నంద్యాల టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఎన్ఎండీ ఫరూక్

బొమ్మలసత్రం: నంద్యాల నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్‌గా మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం సోమవారం పత్రికా ప్రకటన జారీ చేసింది. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి స్థానంలో ఫరూక్‌ను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు.

మార్మోగిన శివనామస్మరణ



రుద్రవరం వాసాపురం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో హోమాల్లో పాల్గొన్న భక్తులు

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అహోబిలం క్షేత్రంలో శ్రీపంచారాత్రదీపోత్సవం చేశారు. తిరుమంగై అళ్వార్ తిరునక్షత్రం సందర్భంగా స్వామివార్లకు అభిషేకం జరిపారు. అలాగే కాచింతల, పట్టణంలోని శివాలయం, పుట్టాలమ్మ క్షేత్రంలో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.

ఉయ్యాలవాడ: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని రెండో సోమవారం మండలంలోని శివాలయాలు భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో అగస్తేశ్వరాలయంలో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, వేణుగోపాల స్వామి ఆశ్రమ ఆవరణలో ఉసిరి చెట్టుకు, ఉప్పలవెంకయ్యస్వామికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఇంజేడు శివాలయంలో జ్వాలా తోరణ కార్యక్రమం చేపట్టారు. అర్చకులు అనంతయ్య, మోహనక్రిష్ణ.. స్వాముల వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

చాగలమర్రి: మండలంలోని శివాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. గొట్లూరు గ్రామంలో వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కార్తీకదీపం, జ్వాలాతోరణం, పల్లకీ సేవలకు మహిళలు అధిక సంఖ్యలో హాజయ్యారు. చాగలమర్రిలోని పాత శివాలయంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామికి, సంత మార్కెట్ సమీపంలోని భీమలింగేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

రుద్రవరం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలు, నల్లమల అటవీ ప్రాంతంలోని ఉల్లేడ మల్లేశ్వరస్వామి ఆలయంలో భక్తులు కార్తీక పూజలు నిర్వహించారు. కొండమాయ పల్లె పంచాయతీ మజరా వెలగల పల్లె పొలిమేరలో వెలసిన లక్ష్మీ గోదా సమేత వాసాపురం వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలోని మహ త్రిపుర సుందరి సమేత మానస లింగేశ్వర స్వామి సన్నిధిన వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు హోమాది పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

దొర్నిపాడు: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం అన్ని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జాము నుంచే మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి పూజల్లో పాల్గొన్నారు కార్తీక దీపాలు వెలిగించి శివనామస్మరణ చేశారు.

నంద్యాల(వ్యవసాయం): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రెండవ సోమవారం పట్టణంలోని శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. కేదారేశ్వర నోములు, గౌరీనోములు నోముకున్నారు. సత్యనారాయణ వ్రతాలు చేశారు. శైవ క్షేత్రాల్లో సాయంత్రం ఆకాశ దీపాన్ని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంజీవనగర్ రామాలయం, అమ్మా స్పటిక లింగేశ్వర, టెక్కె నాగలింగేశ్వర, కాళికాంబ, నాగనందీశ్వరస్వామి, సోమనందీశ్వర, ప్రథమనందీశ్వర, బ్రహ్మానందీశ్వర ఆలయాలతోపాటు అమ్మవారి శాలలోని శ్రీనగరేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాళికాంబ చంద్రశేఖర దేవస్థానంలో చంద్రశేఖర స్వామికి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. బాలాజీ కాంప్లెక్స్‌లోని బాలాజీ కల్యాణ మండపంలో గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటావీధిలోని రమాసమేత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఉచిత సత్యనారాయణ పూజా కార్యక్రమాన్ని 108 దంపతులతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ నాగప్రసాద్, దేవస్థానం చైర్‌పర్సన్ యాడికి శ్రీదేవి పాల్గొన్నారు.

- రోజాకుంట వీధిలోని నాగలింగేశ్వర ఆలయంలో ఉచిత సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానంలో జెడ్పీటీసీ సభ్యుడు గోకులకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తదితరులు పాల్గొ



అహోబిలం క్షేత్రంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



పట్టణంలోని శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న దృశ్యం



నంద్యాలలో శివలింగానికి మహారుద్రాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు



ఇంజేడులో జ్వాలా తోరణం

శిరివెళ్ల: మండలంలో కార్తీక మాసం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. 2వ సోమవారం భక్తులు శివాలయాలకు వెళ్లి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. శిరివెళ్ల, గోవింద పల్లె, యర్రగుంట్ల, మహదేవపురం, కోటపాడు, బోయలకుంట్ల ఆలయాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. అమ్మవారి శాలలో గౌరీ పూజలు, యర్రగుంట్ల గీతా మందిరంలో భక్తులకు అన్నదానం చేశారు.



శిరివెళ్లలో నాగుల కట్ట వద్ద స్వామికి పూజలు చేస్తున్న భక్తులు



క్రిష్టిపాడులోని శివాలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు



నంద్యాల రమాసమేత సత్యనారాయణస్వామి దేవస్థానంలో సామూహిక వ్రతంలో పాల్గొన్న భక్తులు



నంద్యాలలో ప్రత్యేక అలంకారంలో నాగలింగేశ్వరస్వామి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



మహిళలకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

● ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి

నంద్యాల(సిటీ): అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన సోమవారం 22వ వార్డు రైతు నగరంలో కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేదలకు మంచి చేస్తుందన్నారు. అందుకే ధైర్యంగా గడప గడపకు వెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వాల మాదిరి కాకుండా అర్హులందరికీ పథకాలను వర్తింపజేసి పేదరికాన్ని తొలగించడానికి కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరగుతాయన్నారు. పేదల పక్షాన వైఎస్సార్‌సీపీ ఉంటే పెత్తందారుల వైపు టీడీపీ ఉందన్నారు. ప్రజలకు మంచి చేసిన పార్టీని, నాయకులను గుర్తుంచుకుని మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. విద్య వైద్య రంగాలలో వినూత్న సంస్కరణలు చేసి ఆధునికాంధ్రప్రదేశ్ స్థాయిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మన బిడ్డల బంగారు భవిష్యత్తు బాగుండాలంటే మంచి చేస్తున్న వారిని మరోసారి గెలిపించాలన్నారు. ఇటీవల పట్టణంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి గత నాయకులు చేసి ఉంటే ఇప్పుడు పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలి, వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖరరెడ్డి, శ్రీను, అనిల్‌అమృతరాజ్, రహంతుల్లా, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పెట కళాకారులకు చేయూతనిస్తాం

నంద్యాల(అర్బన్): తప్పెట కళాకారులకు చేయూతనిస్తామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ఆది అరుంధతి తప్పెట కళాకారుల సంఘం నూతన భవనం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే శిల్పా రవితో ఆయన నివాస గృహంలో సంఘం లోగోను ఆవిష్కరింపజేశారు. డిసెంబర్ 6న ప్రథమనందీశ్వర దేవస్థాన కల్యాణ మండపంలో ఏర్పాటు చేయనున్న ఆది అరుంధిత తప్పెట కళాకారుల ఆత్మ గౌరవ సభకు హాజరు కావాలని ఎమ్మెల్యే శిల్పా రవిని సంఘం గౌరవాధ్యక్షులు బాయికాటి ప్రహ్లాద్, అధ్యక్షుడు బాలసుబ్బన్న కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గోపాల్, శీను, జోజప్ప, సొడయ్య, బుజ్జి, నగేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములు అన్యాక్రాంతం

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో వెలసిన మూర్తి లక్ష్మీనరసింహస్వామి, శ్రీశరభేశ్వరస్వామి, అంకాలమ్మతల్లి ఆలయాలకు సంబంధించి 100 ఎకారాలు అన్యాక్రాంతమయ్యాయని ఆలయ కమిటీ ధర్మకర్త వరికూటి సుబ్బరాయుడు ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందని కొంత మంది అనుభవిస్తూ కౌలు సరిగా ఇవ్వకపోవడంతో ధూప, దీప, నైవేద్యాలు, నిత్య పూజల నిర్వహణ భారంగా మారిందన్నారు. అర్చకులకు, వాచ్‌మెన్‌కు వేతనాలు, విద్యుత్ బిల్లు, అహోబిళంలో బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి ఊరేగింపు కార్యక్రమాల నిర్వహణ కష్టసాధ్యంగా మారాయన్నారు. అధికారులు స్పందించి ఆలయ భూములను దేవదాయ శాఖ ఆధీనంలోకి తెచ్చుకోవాలని కోరారు. అలాగే ముత్యాలపాడు మజరా గ్రామం చక్రవర్తులపల్లె గ్రామ శివారులోని 894 సర్వే నంబరులో ఉన్న 74.00 సెంట్ల ఆలయ మాన్యం భూమిని సాగు చేస్తున్న ఓ వ్యక్తి చుట్టు పక్కల ఉన్న మరో 200 ఎకరాల వ్యవసాయ పొలాలకు దారి ఇవ్వకుండా అడ్డుకుంటున్నాడని బాధితరైతులు గాజులపల్లె బాలనరసింహుడు, తిరుపతయ్య, కొర్రిరెడ్డి బాలయ్య, రాజమ్మ, రామక్రిష్ణుడు, ప్రతాపరెడ్డి ఇటీవల పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఐ రమణయ్య విచారించి అధికారికంగా ఉన్న దారిని అడ్డుకోవడం తగదని సర్దుబాటు చేశారు. కాగా రైతులంతా కలిసి రోడ్డుకు మరమ్మతుల నిమిత్తం గ్రావెల్ వేస్తుండగా మరోసారి సదురు వ్యక్తి అడ్డుకోవంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆలయ మాన్యం భూములు సొంతం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పేదల చెంతకే వైద్యం

– ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి



అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్

నంద్యాల టౌన్: వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ పేదల చెంతకే వైద్య సేవలు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా పరుగులెత్తిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిరశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం సలీం నగర్‌లో రూ.1.14 కోట్ల వ్యయంతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమీప ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ల్యాబ్, ఫార్మసీ, మినీ వార్డు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం ఉండదన్నారు. అర్బన్ సెంటర్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు సలీం నగర్ పరిధిలో రూ.38 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టులను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, ముస్లిం మైనారిటీ సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, నాగిని రవిసింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని మరవొద్దు

● ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



సంక్షేమ బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి

రుద్రవరం: నవరత్నాలతో పాటు పలు సంక్షేమ పథకాల అమలుతో మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరవొద్దని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని ఆలమూరులో రెండోరోజు సోమవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన లబ్ధిని తెలియజేసి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ తీగల సవరణ, లైట్ల ఏర్పాటు తదితర సమస్యలను తిప్ప మీదున్న కుటుంబాలు లేవనెత్తగా స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సర్పంచు లక్ష్మీదేవి, ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, మండల వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రసాదరెడ్డి, సచివాలయాల కన్వీ నర్ నాగేష్, నాయకులు లక్ష్మీనారాయణ, బ్రహ్మయ్య, చంద్ర, ప్రభాకర్, రమణారెడ్డి, కాంతారెడ్డి, మాధవ, గుండా వెంకటనరసింహ్మయ్య, మాజీ సర్పంచు జయరాముడు, శుద్దుల గురవయ్య, బాలిరెడ్డి, దేవగుడి జాకీర్, రహీం, బాషా పాల్గొన్నారు.

నేడు కొండుపల్లెలో 'పల్లెకుపోదాం'

ఉయ్యాలవాడ: మండలంలోని కొండుపల్లె గ్రామసచివాలయంలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి బోర్డుల ను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అనంతరం ఏర్పాటు చేయనున్న గ్రామసభలో ప్రజ ల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామన్నారు.

నేడు చెన్నూరులో 'పల్లెకు పోదాం'

శిరివెళ్ల: మండల పరిధిలోని చెన్నూరులో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రమణ్యం సోమవారం తెలిపారు.


మెడికల్ బిల్లులను పరిష్కరించండి

నంద్యాల టౌన్: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి కోరారు. సోమవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ మహబూబ్‌బాషాకు వినతి పత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శి కేవీ శివయ్యలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

నంద్యాల: ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ హౌసింగ్ ఇంజినీర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్‌లో ఉన్న అన్ని నియోజకవర్గాల ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో మెగా కంప్లీషన్ డ్రైవ్ కింద ప్రభుత్వం నిర్దేశించిన 13,433 గృహాలను వచ్చే ఏడాది జనవరి 31 నాటికి పూర్తి చేయాలన్నారు.

10న విజయవాడలో రాష్ట్ర సదస్సు



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నంద్యాల(అర్బన్): కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ డిసెంబర్ 10న విజయవాడలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, జిల్లా చైర్మన్ రామచంద్రారావు కోరారు. సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను వారు సోమవారం స్థానిక నిశాంత్ భవన్ ఆవరణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేటు ఏజెన్సీల బారి నుంచి కాపాడి ఆప్కాస్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని కోరారు. సదస్సుకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హాజరు కానున్నారని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కామేశ్వరరెడ్డి, నాయకులు రాఘవేంద్రయ్య, విజయశేఖర్, రామసంజీవ రావు, నాగరాజు, సుభనాయక్, అమిదాబీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే గంగుల, పుట్టాలమ్మ ఆలయ చైర్మన్

ఆళ్లగడ్డ: స్థానిక పార్టీల కార్యాలయ ఆవరణలో సోమవారం చాగమర్రి మండలం నగళ్లపాడుకు చెందిన 10 కుటుంబాలు టీడీపీని వైఎస్సార్‌సీపీలో చేరాయి. పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో రామలక్ష్మారెడ్డి, మహేంద్రరెడ్డి, మౌళి ఈశ్వరరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, పుల్లారెడ్డి, అశోక్‌కుమార్ రెడ్డిలతో పాటు పలువురికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కుమార్‌రెడ్డి, బోర్ రమణ, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రూస్లీకి ఘన నివాళి

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని శ్రీశైల పబ్లిక్ పాఠశాలలో సోమవారం బ్రూస్లీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్కై స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్‌షేక్ నూర్‌బాషా, మాస్టర్లు శ్యాంబాబు, సునిల్‌బాబు, హుసేన్‌బాషా, సురేష్‌బాబు, నాగేంద్ర, జాఫర్, వెంకటేష్, మధుశేఖర్, అజాద్, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.